'బోడిగుండు' బడ్జెట్

కేంద్ర బడ్జెట్‌పై విపక్షాల పెదవివిరుపు

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్లకు రెడ్‌కార్పెట్ పరుస్తూ, సామాన్యులకు నిరాశ మిగిల్చిందన్నది ప్రతిపక్షాల వాదన. కేవలం ఎన్నికలు జరగనున్న బీహార్, ఢిల్లీ రాష్ట్రాలకు పెద్దఎత్తున నిధులను గంపగుత్తగా కేటాయించారు. అయితే తెలుగు రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేశారు. అందులోనూ కూటమి ఎంపిల ఆధారంగా కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం నడుస్తున్నా నిధుల కేటాయింపు నామమాత్రమేనన్నది అంకెల సంకెలు తెలియజేస్తున్నాయి.

(ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్)

బడ్జెట్లో ఏపీకి వరాల జల్లు

చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు

కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025- బడ్జెట్ ప్రగతిశీల బడ్జెట్ అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కొనియాడారు. నూతన ఏడాదిలో ఈ బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు మోదీ సర్కార్ వరాలు జల్లు కురిపించడంపై హర్ష వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, విశాఖ స్టీల్‌కు రూ.3,295 కోట్లు, విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్‌కి రూ.186 కోట్లు, ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ.162 కోట్లు, లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్‌కి మద్దతుగా రూ.375 కోట్లు, ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజెక్టుకు రూ.240 కోట్లు, ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు 2వ దశకు రూ.242.50 కోట్లు 2025 -ఆర్థిక బడ్జెట్లో కేటాయింపులు జరిగాయన్నారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆశలను అడియాసలు చేసింది

- సిపిఎం జిలా కన్వీనర్ వాడ గంగరాజు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలను అడియాసలు చేసింది. ఏపికి మళ్లీ మొండి చేయి చూపించింది. ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ వంటి విభజన హామీలను పక్కన పెట్టింది. విభజన చట్టం ప్రకారం వచ్చిన ఏ జాతీయ విద్యాసంస్థలకు కేటాయింపులు చేయలేదు. విశాఖ రైల్వేజోన్, ఎన్ఐటి, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటి, ఐఐఎస్ఈఆర్, గిరిజన యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీ, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ మెట్రో, ఎయిమ్స్, వెనుకబడిన జిల్లాల నిధులు, రాజధాని నిర్మాణానికి నిధుల ఊసేలేదు. రాజధాని నిర్మాణానికి గతంలో ప్రకటించిన ప్రపంచ బ్యాంక్ రుణాన్నే పదేపదే ప్రస్తావించారు తప్ప కొత్తగా కేటాయింపు లేదు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులను కూడా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలి. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అన్ని పార్టీల ఎంపిలు కేంద్రాన్ని నిలదీయాలి. అయితే మరోవైపు వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు గతేడాది రూ.8,622 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.3,295 కోట్లు కేటాయించింది. అంటే గతేడాది కంటే బడ్జెట్ లో రూ.5,327 కోట్లను తగ్గించింది. ఆర్భాటంగా ప్రకటించిన రూ.11,440 కోట్లు ప్యాకేజీ ప్రస్తావన లేదు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల గురించి మాట్లాడకపోవడం మోసం చేయడమే. విభజన హామీల్లో భాగంగా ఉన్న కడప ఉక్కు ఫ్యాక్టరీ ప్రస్తావనా లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్‌ను ఈ బడ్జెట్ గాలికొదిలేసింది. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది రూ.5,512.50 కోట్లు కేటాయిస్తే, ఈసారి రూ.5,936 కోట్లు కేటాయించింది. అయితే పునరావాసం, పరిహారం ప్యాకేజీ గురించి స్పందించ లేదు. 55 వేల కోట్లు తాజా అంచనాలకు 33 వేల కోట్లు తగ్గింది. నిర్వాసితులకు కోత విధించడానికే ప్రభుత్వం సిద్ధపడడం దుర్మార్గం. ఏపికి కేంద్ర ప్రభుత్వం చేసిన ద్రోహంపై ప్రజలు నిరసన వ్యక్తం చేయాలి.

యుద్ధప్రాతిపదికన
ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి : కలెక్టర్

టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ (చిత్తూరు)

రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణాల పురోగతి పై ప్రత్యేక దృష్టి సారించిందని, రానున్న మూడు నెలల కాలంలో యుద్ధ ప్రాతిపదికన ఇంటి నిర్మాణాలు చేపట్టి పురోగతి సాధించాలని హౌసింగ్, ఎంపీడీఓలు, మున్సిపల్ అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శనివారం హౌసింగ్ డిమాండ్ సర్వే, గృహనిర్మాణ పురోగతిపై హౌసింగ్ పిడి, మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓలతో జిల్లా కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ పిడి, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలో ఇంటి నిర్మాణాలు చేపట్టి అసంపూర్తిగా ఉన్న గృహాల లబ్ధిదారులను గుర్తించి గృహ నిర్మాణాల పురోగతి పై దృష్టి పెట్టాలన్నారు. ఈనెల 5న చిత్తూరు, నగరి నియోజక వర్గాలు, 6న పలమనేరు, కుప్పం నియోజకవర్గాలకు సంబంధించి సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హౌసింగ్‌కు సంబంధించి డిమాండ్ సర్వేను పూర్తి చేయాలని, నరేగా కింద తీసుకుంటున్న చర్యలతో పాటు క్షేత్రస్థాయిలో ఇంటి నిర్మాణం చేపడుతున్న వారి వివరాలను, గృహ నిర్మాణాలను పూర్తి చేయడానికి కార్యాచరణ ప్రణాళికలు, వాటిని పూర్తి చేయడానికి అవసరమైన బ్యాంక్ రుణాల వివరాలతో సమీక్షకు మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, హౌసింగ్ అధికారులు హాజరు కావలసి ఉంటుందన్నారు. సచివాలయాల స్థాయిలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు లబ్ధిదారులను గుర్తించి గృహ నిర్మాణాలను పూర్తి చేసే చర్యలు చేపట్టాలన్నారు. గృహనిర్మాణాలు చేపట్టని లబ్ధిదారులకు ఇంటి పట్టాలు రద్దు పరచాలని, నిర్మాణం చేపట్టి వివిధ దశలలో ఉన్న గృహాలకు సంబంధించి లబ్ధిదారులకు ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందించాలన్నారు. గృహ నిర్మాణాలకు అవసరమైన మెటీరీయల్‌ను సకాలంలో అందించి ఇంటి నిర్మాణాలకు తోడ్పాటు అందించాలన్నారు. సామాజిక పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని, ఇంటి వద్ద లబ్ధిదారులు అందుబాటులో లేనిపక్షంలో సచివాలయాల వారీగా ప్రభుత్వ అధికారుల ద్వారా వారిని గుర్తించి పెన్షన్ పంపిణీ పూర్తి చేయాలన్నారు. అలాగే జీఎస్‌డబ్ల్యూఎస్ ద్వారా జరుగుతున్న ఇంటింటి సర్వేలో భాగంగా ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న వారి వివరాలకు సంబంధించి జరుగుతున్న సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఇంకనూ ఈ సర్వేలో నమోదు కాని వారి వివరాలను ఫిబ్రవరి 5వ తేదీ లోపు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇంటి నిర్మాణాలను మొదలుపెట్టని లబ్ధిదారుల వివరాలను సచివాలయాల వారీగా సేకరించి మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలతో కారణాలను విశ్లేషించి పురోగతికి చర్యలు చేపడుతున్నామని, ఇంటి నిర్మాణాలకు ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో సమర్పించాల్సి ఉంటుందని, ఈనెల 7వ తేదీ లోపు డిపిఆర్‌లను ప్రభుత్వానికి పంపవలసి ఉంటుందని హౌసింగ్ పిడి కలెక్టర్‌కు వివరించారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన మెటీరీయల్స్ అందించడం జరుగుతున్నదని, నూతనంగా గృహనిర్మాణాలు చేపడుతున్న వారికి కూడా సిమెంట్, స్టీల్ వంటి మెటీరీయల్స్‌ను అందించడం జరుగుతుందని కలెక్టర్‌కి హౌసింగ్ పీడీ గోపాల్ నాయక్ వివరించారు.

మహాసభల సందర్భంగా నెల్లూరు సీతారాం ఏచూరి ప్రాంగణంలో అమరవీరులకు నివాళి అర్పిస్తున్న చిత్తూరు జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు

బాబు పాలనలో బీసీలకు అగ్రతాంబూలం

బిసి కార్పొరేషన్ కు రూ.896.79 కోట్లు
ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గురజాల

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నాడు ఎన్టీఆర్ పాలనలోనూ.. నేడు నారా చంద్రబాబు పాలనలోనూ తెలుగుదేశం పార్టీలో బీసీలకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, వారి సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ స్పష్టం చేశారు. బీసీ కార్పొరేషన్‌కు రూ.896.79 కోట్ల నిధులను కేటాయిస్తూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై నియోజకవర్గ బీసీ నాయకులతో కలిసి శనివారం ఎమ్మెల్యే వారి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో గడిచిన ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం బీసీలకు కనీసస్థాయిలోనూ అండగా నిలవలేదని, పదవులన్నీ ఒకే వర్గానికి కట్టబెట్టిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నత పదవుల్లో చాలామంది బీసీలు ఉన్నారని విషయాన్ని గుర్తించాలన్నారు. బీసీలకు బడ్జెట్లో 37వేల కోట్లు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రస్తుతం బీసీ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ.. వారు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో రాయితీ రుణాలను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఉమ్మడి పార్టీల బీసీ నాయకులు, బిజెపి సీనియర్ నాయకులు అట్లూరి శ్రీనివాసులు, బీసీ నాయకులు అశోక్ ఆనంద్ యాదవ్, వెంకటేష్ యాదవ్, శంకర్, సంతపేట ఈశ్వర్, రఘు, ప్రతిభ పాల్గొన్నారు.

అక్రమాలు నిగ్గు తేలుస్తాం: ఎమ్మెల్యే

ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసి అధికారదాహంతో అక్రమాలు, అవినీతికి పాల్పడిన ఏ ఒక్కరిని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వదలదని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. మంగళంపేట అటవీ ప్రాంతాన్ని అప్పన్నవగా ఆక్రమించి వ్యవసాయక్షేత్రాలు, ఫామ్‌హౌస్‌లో నిర్మించుకున్న వ్యవహారంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం నిక్కచ్చిగా విచారణ చేయిస్తుందని, ప్రజల సొమ్మును తిరిగి కక్కిస్తుందని అన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజల సొమ్మును యథేచ్ఛగా దుర్వినియోగం చేసిందన్నారు. ప్రభుత్వం త్వరలోనే అక్రమాలను నిగ్గు తేలుస్తుందన్నారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

జిల్లా వ్యవసాయ అధికారి మురళికృష్ణ

ప్రజాశక్తి- యాదమరి: ఎరువులను, పురుగు మందులను ఎంఆర్‌పి కంటే అధిక ధరలకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని చిత్తూరు జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ హెచ్చరించారు. చిత్తూరు జిల్లాలో ఎరువుల కోసం ముఖ్యంగా యూరియా కోసం రైతులు ఎరువులు దుకాణాల వద్ద క్యూ కడుతున్నారని తెలిపారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జిల్లాలోని రైతులకు సరిపడా ఎరువులు స్టాక్ ఉన్నాయని, అయిపోయినా వెంటనే ఇండెంట్ పెట్టి తెప్పిడం జరుగుతుందన్నారు. రైతులు అవసరం మేరకు ఎరువులు వాడి దిగుబడులు సాధించాలని కోరారు. జిల్లాలో యూరియా స్టాక్ దాదాపు 2500 ఎంపీసీ నిల్వ ఉన్నాయి ఇవి కాకుండా గత వారం రోజులు దాదాపు స్పీక్ 250 ఎం.టి.ఎస్, కోరమండల్ యూరియా దాదాపు 400 ఎం.టి.ఎస్ జిల్లాకు వచ్చాయని తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారంలో ఐఫీల్‌కు చెందిన 400 ఎంటిఎస్ యూరియా మరియు 780 ఎంటిఎస్ యూరియాలు జిల్లాకు చేయారని కావున రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. అలాగే ఎరువుల దుకాణదారులు ఎరువులును అధిక ధరలకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

దోషులు ఎవరు..?

● **కుదిపేస్తున్న అటవీ భూవివాదం**

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

ఉండటానికి ఇల్లు లేదు... జానెడు జాగా చూపిస్తే ఇల్లు కట్టుకుంటాం... సెంటు భూమిలేదు సాగు భూముల్విండి అంటూ.. ఉండేందుకు ఇల్లు, సాగు చేసేందుకు భూమి కోసం పేదలు రెవెన్యూ అధికారులు, జిల్లా కలెక్టర్ చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. కనుకరించని అధికారులు రాజకీయ పలుకుబడి కలిగిన పెద్దలు వందల ఎకరాలు ప్రభుత్వ, డికెటి, అటవీ భూములు ఆక్రమిస్తున్నా పట్టించుకోవడం లేదు అనడానికి నిదర్శనం ఇటీవల పులిచర్ల మండలం మంగళం పెంట అటవీ భూముల స్వాహా వ్యవహారం..

జిల్లాలో సాగు భూమిలేని పేద దళిత, గిరిజనులు సమీపంలోని అటవీ భూములను చదును చేసి సాగు చేసుకుంటున్నారు. తరచూ అటవీశాఖ అధికారుల బెదిరింపులు, హెచ్చరికలు ఎదుర్కొవాల్సి వస్తోంది. బంగారుపాళ్యం మండలం తుంబకుప్పం దళితులు అటవీ భూముల ఆక్రమణ విషయం కోర్టు దాకా వెళ్ళాల్సివచ్చింది. ఇలానే జిల్లాలోని అనేక ప్రాంతాల్లో అటవీ భూముల సమస్యలున్నాయి. బంగారుపాళ్యం మండలం మొగిలి ఘాట్ వద్ద యానాదులకు ఇళ్ల స్థలాలు, సాగు భూములు ఇచ్చేందుకు రెవెన్యూ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. యానాదుల సాగులో ఉన్న భూములను అక్కడి అగ్రకుల భూ స్వాములు ఆక్రమించుకొని యానాదులను వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. యానాదులకు అండగా సిపిఎం పోరాటం నడుపుతోంది. దీన్ని బట్టి చూస్తే చట్టాలు, నిబంధనలు జీవోలు పేదోడి విషయంలోనే తప్ప డబ్బునోళ్ళ విషయంలో ఇవేవి పని చేయవని తేటతెల్లమవుతోంది.

పులిచెర్ల మండలం మంగళంపేంట అటవీ ప్రాంతంలో మాజీ అటవీశాఖ మంత్రి 45 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఫామ్‌హౌస్ జిల్లాలో హాట్ టాపింగ్‌గా మారింది. రచ్చబండ, టీ అంగళ్ళలో ఇదే చర్చ... సర్వే నెంబర్ 295, 296లో 1952 లెక్కల ప్రకారం 23 ఎకరాలున్న సెటిలెంమెంట్ భూమి ఎలా 75 ఎకరాలకు మారింది. భూమి పెరుగుతుందా అనే మర్మానికి అటవీశాఖ అధికారులే సమాధానం చెప్పాలి. గత ప్రభుత్వంలో రోడ్లపై తట్టమట్టేందుకు నిధుల కొరత వెంటాడితే రొంపిచర్ల మండలం మార్కెట్ కమిటీ నిధులతో జనం ప్రయాణించని అటవీప్రాతంలో ఏడు కిలో మీటర్ల సీసీ రోడ్డు ఎలా వేస్తారబ్బా.. అన్నది ప్రజలను తొలిచేస్తున్న సమాధానం లేని ప్రశ్నగా మిగిలింది. నిధుల లేమితో యాదమరి–పరదరామి రోడ్డు సమీప ప్రజలు ప్రత్యక్ష నరకం చూడాల్సి వచ్చింది. మోకాటిలోతు గుంతల్లో ద్విచక్రవాహనదార్లు కాళ్ళు చేతులు విరగొట్టుకోవాల్సి వచ్చింది. ఈ మార్గాంలో 108 వాహనం వెళ్ళే పరిస్థితి లేదంటే పరిస్థితి ఎంతదారుణమో అర్థం చేసుకోవచ్చు. అలాంటిది అటవీప్రాంతంలో స్వంత ఎస్టేట్ కోసం ప్రజాధనంతో రోడ్డువేయడం ఏమిటని జనం ప్రశ్నిస్తున్నారు. ఫారెస్టు యాక్ట్ అటవీ భూముల్లో అడుగుపెట్టరాదు.. అంటూ సవాలక్ష రూల్స్ చెప్పే అటవీశాఖ అధికారులు ఇంత జరుగుతున్నా ఏం చేస్తున్నారో పాపం.. ఇదలా ఉంచితే అటవీభూమి ఆక్రమణపై జిల్లాస్థాయిలో విచారణ కమిటీ ఏర్పాటైంది.. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా అటవీశాఖ అధికారిణి మరో ఇద్దరు జిల్లా స్థాయి అధికారులతో కమిటీ పులిచర్ల మండలం మంగళం పేట అటవీప్రాంత భూ ఆక్రమణపై విచారణ చేయనుంది.

ఎస్సి, బిసి, మైనారిటీ కార్పొరేషన్‌ల ద్వారా రుణాల మంజూరు

మెరుగైన జీవనోపాధుల కల్పనే లక్ష్యం: కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో ఎస్సి, బిసి, మైనారిటీలకు మెరుగైన జీవనోపాధుల కల్పనలో భాగంగా ఎస్సి, బిసి, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా విరివిగా రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బ్యాంకర్లకు సూచించారు. శనివారం ఎస్సి, బిసి, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరుపై సంక్షేమ శాఖ అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపిడిఓలు, బ్యాంకర్స్‌తో జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సి, బిసి, మైనారిటీల జీవనోపాధులు మెరుగుపడడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, బిసి కార్పొరేషన్ కింద అర్హత ఉన్న ఈబిసి, కమ్మ, రెడ్డి, వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ, బలిజ, తెలగ, ఒంటరి సామాజిక వర్గాల వారికి 50 శాతం సబ్సిడీ కింద రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. బిసి కార్పొరేషన్ ద్వారా 2,800 యూనిట్లకు సబ్సిడీ కింద రూ.61.25 కోట్లు రుణాలు, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా 916 క్రిస్టియన్, ముస్లిం మైనారిటీలకు రూ.14 కోట్లు మంజూరు చేయడం జరుగుందన్నారు. బిసి కార్పొరేషన్‌ల ద్వారా రుణాల మంజూరుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అయిందని, రుణాల కొరకు కులధృవీకరణ, రేషన్ కార్డు, వయసు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా కలిగిన వారు ఫిబ్రవరి 6వ తేదీ లోపు సచివాలయాల పరిధిలో డిజిటల్ అసిస్టెంట్ సహకారంతో వెబ్‌సైటు ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. కార్పొరేషన్‌ల ద్వారా త్వరలో సబ్సిడీతో యూనిట్ల మంజూరుకు ఎంపీడీఓలు సన్నద్ధం కావాలని బ్యాంకర్లు కూడా సహకరించాలన్నారు. ఈడీ బీసీ కార్పొరేషన్ శ్రీదేవి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య, మైనారిటీ కార్పొరేషన్ ఈడీ హరినాథ రెడ్డి, ఎల్‌డిఎం హరీష్, ఉత్తర బ్యాంకుల ప్రతినిధులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీఓలు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

అకడమిక్ కన్సల్టెంట్లను తొలగించొద్దు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలోని వివిధ కళాశాలల్లో ప్రిన్సిపాల్స్, ఉన్నత అధికారులు కలిసి వర్సిటీ లోని వివిధ కోర్సుల్లో, విభాగాల్లో ఉద్దేశ్యపూర్వకంగా పని భారం తగ్గిస్తూ అకడమిక్ కన్సల్టెంట్స్‌ను తొలగించే ప్రయత్నాన్ని విరమించుకోవాలని శనివారం వర్సిటీ ఇన్చార్జ్ విసి ఆచార్య సిహెచ్ అప్పారావుకు శనివారం ఎస్ఎఫ్ఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నేతలు అక్బర్, అశోక్ కుమార్ మాట్లాడుతూ వివిధ విభాగాల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటం వాస్తవమేనని అయితే ఆయా విద్యార్థులకు ఆప్షనల్ సబ్జెక్టులు ఎంచుకోవడంలో స్వతంత్రం కల్పించాలని, సబ్జెక్టులకు సంబంధించిన అకడమిక్ కన్సల్టెంట్స్‌కు సబ్జెక్టు గురించి విద్యార్థులకు వివరించే అవకాశం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్సిటీలలో పూర్తి స్థాయిలో వివిధ విభాగాల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహించడం ద్వారా విద్యార్థులకు సంబంధిత నోటిఫికేషన్ గురించి పూర్తి వివరాలు తెలియకపోవడంతో ఎంతోమంది ఉన్నత విద్యకు దూరం అయ్యారన్నారు. ఈ ప్రయత్నాలు ఆపుకోకపోతే విద్యార్థులను, అకడమిక్ కాన్సల్టెంట్స్‌ను సమీకరించి యూనివర్సిటీ బంద్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరపాలక పరిధిలో రూ.1.02 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవాలు చేశారు. శనివారం ఆర్టీసీ బస్టాండ్ రోడ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చిత్తూరులో గత ఐదేళ్లలో అభివృద్ధి అనే పదం జనం మర్చిపోయారని.. కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లో అభివృద్ధి పనులు చేసి చూపించామన్నారు. నగరంలో లైటింగ్ వ్యవస్థను మెరుగుపరుస్తామని గతంలోనే చెప్పామని చెప్పినట్లే ప్రధాన రహదారుల్లో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేశామన్నారు. రెండవ దశలో మిగిలిన పనులను పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో గత 5 ఏళ్లలో లేని విధంగా వివిధ కార్పొరేషన్లకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడం జరిగిందని ఈ నిధుల ద్వారా వేల మందికి లబ్ధి కలుగుతుందన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న నాలుగున్నర సంవత్సరాలు అభివృద్ధిని కొనసాగిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా నలంద నగర్‌లో సిమెంట్ రోడ్డు, జయనగర్ కాలనీలో సిమెంట్ కాలువ, ఆర్టీసీ బస్టాండ్ రోడ్లో తిమ్మారెడ్డి సర్కిల్ గ్రీనరీ, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ, దుర్గా నగర్ కాలనీలో సిమెంట్ డ్రైనేజీ, పలమనేరు రోడ్డులో సిమెంటు కాలువ, సంతపేట పాంచాలిపురంలో సిమెంట్ కాలువలకు సంబంధించిన పనులను ప్రారంభించారు. మేయర్ ఎస్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

108 ఉద్యోగుల నూతన కమిటీ ఏకగ్రీవం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్



అధ్యక్షులు శివకుమార్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నారాయణ

స్థానిక రెవెన్యూ భవన్‌లో శనివారం 108 ఉద్యోగుల సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ 108 ఉద్యోగులకు 12 గంటల పని దినాన్ని ఎనిమిది గంటలకు కుదించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలతో పాటు ప్రస్తుత ప్రభుత్వాల సైతం.. 108 ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేయడం హర్షణీయమని ఇందులో భాగంగానే 108 ఉద్యోగులకు సముచిత స్థానం కల్పించే విధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక జీవోను తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ జీవో ద్వారా 108లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులకు ఇతర శాఖల్లో కూడా ఉద్యోగావకాశాలు పొందేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం 108 ఉద్యోగుల కాంట్రాక్ట్‌ను రద్దు చేయడంతో పాటు కొత్త కాంట్రాక్ట్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తును చేపట్టిందని అలాగే ప్రభుత్వ ఉద్యోగాల కొలువులో భాగంగా ఖాళీలను భర్తీ చేసే సమయంలో 108 ఉద్యోగుల అనుభవాన్ని ప్రామాణికంగా తీసుకునేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం 108 ఉద్యోగుల సంఘం నూతన జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఎన్నికలను నిర్వహించి అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా కోశాధికారి రసూల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యోగేష్‌లు ఎన్నికయ్యారు.

కనీస భద్రత సౌకర్యాలు లేక మురుగు కాలువను శుభ్రం చేస్తున్న కార్మికుడు

అందరి కోసం శ్రమించే కార్మికా.. ఏదీ నీ ఆరోగ్యానికి భద్రత?

ప్రజాశక్తి -వెదురుకుప్పం: ఆకలి బాధల కోసం నిత్యం బతుకు పోరాటం.. జీవన గమనం సాగాలంటే నిత్యం ఇలా నిమగ్నం కావాల్సిందే..లేకుంటే కార్మికుల పూట గడవదు.. నిరంతరం మురికి కూపంలో దిగి శుభ్రం చేయాల్సిందే..అందరి ఆరోగ్యం కోసం పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దే పారిశుధ్య కార్మికుడు తన ఆరోగ్యం పై ఎలాంటి జాగ్రత్తలు, కనీస సౌకర్యాలు లేకుండా శ్రమిస్తుం డడం గమనార్హం.. కార్వేటి నగరం గాండ్ల మిట్ట కూడలిలో మురికి వ్యర్థాలతో నీరు నిండి పోయింది. డ్రైనేజీ మురుగునీరు ముందుకు సాగలేదు. ఇది గమనించిన పారిశుధ్య కార్మికుడు కనీస భద్రత పాటించకుండా మురుగు నీటిలో నాని శుభ్రం చేస్తున్నాడు. ఇకనైనా సంబంధిత పంచాయతీ అధికారులు స్పందించి పారిశుధ్య కార్మికులకు కనీస భద్రత సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం వుంది..
(ప్రజాశక్తి - వెదురుకుప్పం విలేకరి)

ఎరువుల దుకాణం వద్ద క్యూలో నిల్చొన్న రైతులు

ఎరువుల దుకాణం తనిఖీ

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం మన గ్రోమోర్ సెంటర్ ను వ్యవసాయ అధికారి ణి వనిత జిల్లా వ్యవ సా య అధికారితో కలిసి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంద ర్భం గా ఆమె మాట్లాడుతూ తనిఖీలో భాగంగా యూరియా, డీఏపీ , ఎంఒపీ, ఇతర కాంప్లెక్స్ ఎరువులు రైతులకు పంపిణీ చేసే విధానాన్ని పరిశీలించి సూచనలు ఇచ్చారు. మండలంలో యూరియా కొరత లేదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు అవసరమైన ఎరువులను ఎప్పటికప్పుడు ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులకు అందుబాటులో యూరియా ఉంటుందని తెలిపారు. జిల్లా సరిహద్దు మండలం నుండి పక్క జిల్లాలకు ఎరువులు సరఫరా వెళ్లకుండా చూసుకోవాలని వ్యవసాయ అధికారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి: ఎంపిడివో

ప్రజాశక్తి - గుడిపాల: మండలంలో బీసీ కులాలకు సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో శివరాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం ద్వారా వివిధ వర్గాల అభివృద్ధికి స్వయం ఉపాధికి గుడిపాల మండలానికి 91 యూనిట్లు మంజూరు అయ్యాయని వీటిని ఆన్‌లైనులో హెచ్‌టిటిపిఎస్://ఏపీఒబిఎంఎంఎస్. డిఇవి.నిధి.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సప్తగిరి గ్రామీణ బ్యాంకు గుడిపాల -24, ఎన్ ఆర్ పేట -22,197 రామాపురం -23 ,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నంగమంగలంకు 22 యూనిట్లు కేటాయించారని తెలిపారు.

వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న పదవ తరగతి విద్యార్థినివిద్యార్థులు

ఘనంగా వీడ్కోలు సమావేశం

ప్రజాశక్తి- శాంతిపురం: మండల పరిధిలోని పరమహంస యోగానంద విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కుప్పం లయన్స్‌క్లబ్ మెంబరు శివ మాట్లాడుతూ విద్యార్థులు విద్యను రోజువారి కార్యక్రమాలతో పాటు చక్కగా నేర్చుకొని, విద్యతో పాటు విలువలు, బాధ్యతలు తెలుసుకొని నడుచు కోవాలని, ప్రతి విద్యార్థి దేశానికి ఒక శాస్త్రవేత్తలా తయారు కావాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్, వైస్ ప్రిన్సిపల్ పార్థీవులు మాట్లాడుతూ జీవితంలో ప్రతి విద్యార్థి తమ లక్ష్యం కోసం చక్కగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు గురువు లకు మంచి పేరు తీసుకురావాలని ఉద్బోధించారు. కార్యక్రమంలో సరస్వతీ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పది, తొమ్మిదవ తరగతి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు షమీం, అక్షిత , నారాయణ రెడ్డి, ప్రతాప్, విద్యాలయ సిబ్బంది, ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

చెత్త నుండి సంపద కేంద్రానికి మహర్దశ - పంచాయతీ కార్యదర్శి సర్పంచ్

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: చెత్త నుండి సంపద సేకరణ కేంద్రానికి

మహర్దశ పట్టిందని పంచాయతీ కార్యదర్శి సదాశివయ్య, సర్పంచ్ వెంకటేష్ బైరెడ్డిపల్లి పేర్కొన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ పరిధి లోని చెత్త నుండి సంపద సేకరణ కేంద్రాలకు మహర్దశ పట్టనుందని, ఐదు సంవత్సరాల క్రితం టిడిపి ప్రారంభించిన చెత్త నుండి సంపద కేంద్రాలను సద్వినియోగం చేసుకోలేక నిర్వీర్యమయ్యాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆదేశాల మేరకు పంచాయతీలకు సంపద వచ్చే దిశగా చెత్తను కూడా సేకరించి దాన్ని అప్పట్లో నిర్మించిన కేంద్రాల్లో నిలువలు చేసి చెత్తను సంపదగా మార్చి రైతులకు అందుబాటులో ఎరువు తయారు చేసి రైతుకు తక్కువ ధరలు అందించి పంచాయతీకి ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు పంచాయతీ కార్యదర్శి సదాశివయ్య, సర్పంచ్ వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు జనసేన భారీ బహిరంగ సభ

ముఖ్య అతిథిగా పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల కొత్తపేట వీధి వినాయక స్వామి ఆలయం సమీపంలోని మైదానంలో జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు హాజరుకానున్నారని, ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, తిరుపతి శాసనసభ సభ్యులు ఆరని శ్రీనివాసులు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, జిల్లా నాయకులు నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొంటున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. భారీ బహిరంగ సభ నిర్వహణ కోసం పెండ్యాల నిర్మాణాలను వేగంగా నిర్వహిస్తున్నారు. కాగా మధ్యాహ్నం రెండు గంటలకు సభ ప్రారంభమవుతుందని సభ అనంతరం ఎస్ నడింపల్లి పంచాయతీ సూరయ్య గారి పల్లె బస్ స్టాప్ వద్ద జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కూడా ఉన్నట్లు వారు తెలిపారు. అతిరథ మహారథులు వస్తున్న సందర్భంగా మండల కేంద్రం బహిరంగ సభ ప్రాంతం భారీ కటౌట్లు బ్యానర్లతో నిండిపోయాయి.

బ్యాంకర్లు సహకరించాలి: ఎంపీడీవో

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలానికి ఈ ఆర్థిక సంవత్సరంలో బీసీ కార్పొరేషన్ ద్వారా 59 యూనిట్లు మంజూరు అయ్యాయని ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. రుణాల మంజూరు పై బ్యాంకర్లతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న రుణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. మండలానికి 59 యూనిట్లు మంజూరు అయ్యాయని వీటి విలువ కోటి 1,35,50,000 వేలు ఉంటుందన్నారు. ఇందులో ప్రభుత్వ సబ్సిడీ 67 లక్షల 75వేలు, రుణాల మంజూరు కోసం బిసి, ఈ బీసీ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య క్షత్రియ, బ్రాహ్మణ కాపు కులస్తులు రుణాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తుదారులకు 21 నుండి 60 సంవత్సరాలలోపు వయసు ఉండాలని, ఇందులో కాపు కులస్తులకు 21 నుంచి 50 సంవత్సరాలు వయసు ఉండాలన్నారు. ఈనెల ఏడవ తేదీ లోపు సంబంధిత సచివాలయాలలో డిజిటల్ అసిస్టెంట్ సహకారంతో సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని హరి ప్రసాద్ రెడ్డి కోరారు. బ్యాంకర్లు బీసీ రుణాల మంజూరుకు సహకరించి లబ్ధిదారులకు రుణాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో (జీడి నెల్లూరు, ఎస్ఎస్ కొండ)ఇండియన్ బ్యాంక్, (జీడి నెల్లూరు, కుట్ర కోన) కెనరా బ్యాంక్, (జీడీ నెల్లూరు బి ఎన్ఆర్‌పేట, తూగుండ్రం, కొత్తపల్లి మిట్ట, ఉగ్రాణం పల్లి) సప్తగిరి గ్రామీణ బ్యాంకు, డిసిసిబి బ్యాంక్, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకర్లతో మాట్లాడుతున్న ఎంపీడీవో హరిప్రసాద్

వస్తుందా.. రాదా..?

వితంతు పింఛనుదారుల ఆవేదన

ప్రజాశక్తి -నింద్ర :
తెల్లవారు జామున అధికారులు పింఛన్లు శనివారం అందించారు. అయితే భర్త చనిపోతే వారి భార్యకి పింఛన్లు వస్తాయని ఎదురుచూసిన వితంతువులు 'మాకు పింఛను ఎందుకు రాలేదు?' అని నిలదీశారు. 'మాకు ఒక సంవత్సరం అయినా ఇంతవరకు విడో పెన్షన్ రాలేదు.. సీఎం చంద్రబాబు వస్తే కొత్త పింఛన్లు ఇస్తామన్నారు. ప్రభుత్వాలు మారినా ప్రజలకు వాగ్దానంతో సరిపెట్టు కున్నారు. ఆచణలో అమలు కాలేదు.. ఇక మేమైనా కాటికెళ్లే లోపల విడో పింఛన్లు వస్తాయన్న నమ్మకం లేదు. పిల్లలు చూడక పిల్లలపై ఆధారపడలేక భిక్షగాళ్లలా అధ్వానంగా వుందని చేతులు జోడించి నమస్కరించారు. ఇప్పటికైనా మాపై దయవుంచి నిర్ధారణ చేయండి..' అంటూ అధికారు లను నిలదీశారు.

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : శనివారం తెల్లవారక ముందే తెలుగు తమ్ముళ్లు, ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి సామాజిక పెన్షన్‌ను లబ్ధిదారుల ఇంటి వద్దకే చేరవేశారు. వయోవృద్ధులకు, ఒంటరి మహిళలకు నాల్గు వేలు, ప్రత్యేక ప్రతిభా వంతులకు ఆరువేలు పెన్షన్ అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ పెన్షన్‌ను ప్రతినెల 1వ తేదీ తెల్లవారక ముందే లబ్ధిదారుల ఇళ్ల వద్దకు చేరవేయడంపై వారు ఆనందం వ్యక్తం చేస్తు న్నా రు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కుప్పంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులను వెంటబెట్టుకుని శనివారం లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు.
రామకుప్పం: ఎన్టీఆర్ భరోసా నూతన పెన్షన్లను టిడిపి నేతలు అందించారు. శనివారం మండల కేంద్రంలో వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లను పంపిణీ కార్యక్రమాన్ని టిడిపి నేతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడిపి మండల అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, మాజీ సర్పంచ్ సీతాపతి, శ్రీరాములు రెడ్డి,టీవీ రవి, మణి, పద్మనాభ రెడ్డి, బాలరాజు, సుబ్రి, అల్లి శీన, మంజునాథ్, ఆదిల్, అక్బర్ సాబ్ పాల్గొన్నారు.

కుప్పంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

పోలీసులు సీజ్ చేసిన ద్విచక్రవాహనాలు

ద్విచక్ర వాహనాల సీజ్

ప్రజాశక్తి -వెదురుకుప్పం: రికార్డులు సరిగా లేని పలు ద్విచక్ర పోలీసులు శనివారం సీజ్ చేశారు. ఎస్పి మణికంఠ చందోలు ఆదేశాల మేరకు నగరి డిఎస్పీ మహమ్మద్ ఆజీజ్ ఆధ్వర్యంలో కార్వేటినగరం సీఐ హనుమంతప్ప, కార్వేటి నగరం ఎస్ఐ రాజ్‌కుమార్, ఎస్ఆర్‌పురం సుమన్, వెదురు కుప్పం ఎస్ఐ వెంకటసుబ్బయ్య సిబ్బందితో కలిసి వెదురు కుప్పం మండలం నక్కలాంపల్లిలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా రికార్డులు లేని 42 ద్విచక్రవాహనాలు సీజ్ చేశారు. నక్కలాంపల్లి గ్రామ ఫారెస్ట్ ఏరియాలో నాటు సారా కాస్తున్నారని సమాచారం వుందని, నాటు సారా తాగడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై గతంలో నాటు సారా కాసే వ్యక్తులకు కౌన్సెలింగ్ ఇస్తూ ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంచి పౌరులుగా సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని ఆయన కోరారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - గుడిపాల: గుడిపాల మండల సాధారణ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 3 వ తేదీ సోమవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించ నున్నట్లు ఎంపీడీవో శివరాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు హాజ రు కావాలన్నారు. ఈ సమావేశంలో చిత్తూరు ఎంఎల్ఏ గురజాల జగన్ మోహన్ హాజరవుతున్నారని అన్ని శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల నివేదికను తీసుకురావాలని ఆయన తెలిపారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎస్‌పి నాయకులు

గొంతు కలపాలి.. డప్పు మోగించాలి..

ప్రజాశక్తి- కుప్పం రూరల్ : ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పులు వెయ్యి గొంతులలో కుప్పం మండలంలోని మాదిగల గొంతులు కలవాలని, డప్పులు మోగాలని ఎంఎస్‌పి మండల అధ్యక్షులు మురుగేష్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పిలుపు మేరకు ఈ నెల ఏడవ తేదీన హైదరాబాద్‌లో లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కుప్పం మండల పరిధిలోని మాదిగ ప్రజలు పెద్ద ఎత్తున బయలుదేరి అధినాయకుడు చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మునికృష్ణ, గంగరాజులు, ఉమా శంకర్, రాజేష్, బాలాజీ, కుమరేష్, అల్లప్ప, నవీన్, చిన్న మురుగేష్ పాల్గొ న్నారు.

డ్రైనేజీ నిర్మాణం పరిశీలన

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: తూగుండ్రం ఆది ఆంధ్ర వాడ నుంచి చెరువు కల వరకు నిర్మాణం పూర్తయిన డ్రైనేజీ పనులను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి నరేంద్ర కుమార్ శనివారం పరిశీలించారు. ఎంపీ నిధులు ద్వారా మంజూరైన రూ.9 లక్షలతో డ్రైనేజ్ పనులను పూర్తి చేశారని తెలిపారు. ఏఈ ఈశ్వర్ ప్రసాద్ , టిడిపి జిల్లా టీఎన్ టి యు సి అధికార ప్రతినిధి జీవరత్నం, తూగుండ్రం పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నీరజాక్షులు రెడ్డి, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి సంపత్, టిడిపి నేత రాఘవేంద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యువరాజ్ పాల్గొన్నారు.

లేఔట్లకు అనుమతి లేకుంటే చర్యలు: కమిషనర్

ప్రజాశక్తి -పలమనేరు: లే ఔట్లకు అనుమతి లే కుంటే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ఎన్‌వి రమణారెడ్డి హెచ్చ రిం చారు. పలమనేరు పురపాలక సంఘ పరిధి లోని అన్నీ లేఔట్ లను కమిషనర్ శనివారం తమ సిబ్బందితో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ పలమనేరు పురపాలక సంఘ పరిధిలో దాదాపు 36 లే లేఔట్లు ముందస్తు అనుమతులు లేకుండా, అక్రమంగా వేసి ప్లాట్లు అమ్మినట్లు, అమ్ముతున్నట్లు గుర్తించామని వాటిని వెంటనే అనుమతి తీసుకుని రెగ్యులరైజ్ చేసుకోవాలని సూచించారు. లే ఔట్ల యజమానులు 11.01.2025 తేదీ నాటికి అనుమతులు పొంది వుండాలని లేకుంటే చట్టరీత్యా తగు చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. అనుమతులు లేని 36 లేఔట్‌లలో ప్లాట్ నెంబర్లు, భవన నిర్మాణాలు నిషేధమని తెలిపారు. అనుమతి పొందిన లేఔట్ లలో మాత్రమే క్రయ విక్రయాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ ఇందిర, టౌన్ సర్వేయర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

లేఔట్లను పరిశీలిస్తున్న కమిషనర్

విద్యుత్ షాక్ బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: విద్యుత్ షాక్‌తో గాయాలైన ఓం శక్తి భక్తులను పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్ శనివారం పరామర్శించారు. శుక్రవారం రాత్రి మండలంలోని జంబు వారి పల్లిలో ఓం శక్తి చిత్రపటాన్ని ఊరేగిస్తుండగా విద్యుత్ తీగలు కింది ఉండడంతో చిత్రపటం విద్యుత్ తీగలకు తగిలి విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ అయ్యింది. ఈ కారణంగా రామచంద్రయ్య కుమారుడు గణపతి, గోపాల్ కుమారుడు బాబు, గణపతి కుమారుడు వరుణ్‌కు గాయాలు అయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మురళీమోహన్ శనివారం జంబు వారిపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో విద్యుత్ వైర్లను క్రమ బద్ధీకరించాలని విద్యు త్ శాఖ సిబ్బందికి సూచిం చారు. బాధితులకు అవసర మైన మందులు అందించి మెరుగైన చికిత్స అందించాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జయ ప్రకాష్ నాయుడు, సర్పంచ్ కోకా ప్రకాష్ నాయుడు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు, మాజీ సర్పంచి కమలనాథరెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్, ఎంపీడీవో శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి గుణశేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడ్డ బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

క్రీడల్లో రాణించి అవకాశాలు పొందాలి

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : నేటితరం విద్యార్థులు క్రీడలలో రాణించి అవకాశాలు అందిపుచ్చు కోవాలని బిసిఎన్ విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు బిసి నాగరాజు పిలుపునిచ్చారు. కుప్పం డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహిం చిన ఖేలో కెడిసి కార్యక్రమానికి ఆయన విశిష్ట అతిథిగా విచ్చేశారు. కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా కళాశాల శాంత నాగరాజు, వైస్ ఛైర్మన్ సాగర్ రాజులు పాల్గొన్నారు. ఎస్వీ విశ్వ విద్యాలయం వారు నిర్వహించిన క్రీడా పోటీ లలో ఉత్తమ ప్రతిభను కనబరిచి, జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైన తమ కళాశాల విద్యార్థులను అభినందిస్తూ, బహుమా నాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

జోనల్ పోటీలకు ఎంపికైన విద్యార్థినులను అభినందిస్తున్న బిసి నాగరాజు

పిండి వంటలతో పిల్లల ప్రయోగాలు

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : కుప్పం పబ్లిక్ స్కూలు విద్యార్థులకు శనివారం పిండి వంటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 9 వ తరగతి విద్యార్థులు రకరకాల తినుబండారాలను తయారుచేసి పోటీలో ప్రదర్శించారు. ప్రదర్శన నిర్వాహకులు , విద్యార్థులు ప్రదర్శించిన తినుబండారాలను పరిశీలిస్తూ వాటిని తయారు చేసే పద్ధతిని, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పోటీలలో విద్యార్థుల వివరణాత్మక ప్రదర్శన పై పోటీ నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు.

పిండి వంటలు పదర్శిస్తున్న విద్యార్థినులు

విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలి

ప్రజాశక్తి- కుప్పం రూరల్ : విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలని కళ్యాణ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పవన్ కళ్యాణ్ పిలుపు నిచ్చారు. ఆయన కుప్పం మండలం పరమసముద్రంలోని కేజీబీవీ పాఠశాల పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు శనివారం పరీక్షా సామగ్రి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించనున్న పరీక్షా తేదీలను ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఈ పరీక్షలలో ప్రతి విద్యార్థి ఉత్తమ ప్రతిభను చూపి ఉత్తీర్ణత సాధించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సౌత్ ఇండియా ఇన్‌ఛార్జి మనోహర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి హరీష్, ఇమ్రాన్, ప్రిన్సిపాల్ విజయశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షా సామగ్రి అందించిన కళ్యాణ్ ఫౌండేషన్

పవన్..మీ ఎంపీలకు కారం ముద్దలు ఇవ్వలేదా?

బడ్జెట్‌లో రాష్ట్రానికి రిక్తహస్తంపై మాజీ మంత్రి ఆర్కేరోజా

ప్రజాశక్తి -విజయపురం, నగరి : కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి రిక్తహస్తం చూపడంపై మాజీ మంత్రి ఆర్కేరోజా శనివారం ఎక్స్‌వేదికగా స్పందించారు. గతంలో వైసిపి అధికారంలో ఉన్న సమయంలో కేంద్రం రాష్ట్రానికి నిధులు మంజూ రు చేయకపోవడంపై పవన్ కళ్యాణ్ వైసిపి ఎంపీలను ఉద్దేశించి చెప్పిన మాటలను ఈ సందర్భంగా ఆమె గుర్తుకు తెచ్చారు. ' రెండు కారం ముద్దలు తినండి, మరో రెండు కారం ముద్దలను ఒంటికి పూసుకుని పౌరుషం తెచ్చుకుని కేంద్రాన్ని నిలదీయండి..' అని చెప్పిన పవన్ నేడు కూటమి ప్రభుత్వ ఎంపీలకు ఎందుకు ఆ కారం ముద్దలు ఇవ్వలేదన్నారు. అప్పట్లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పూర్తి మెజారిటీతో ఉం దని అయినా సరే ఎప్పటికప్పుడు వైసిపి ఎంపీ లు పోలవరం, ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు, విభజన చట్టంలోని అంశాలను ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటాలు చేస్తూ.. వాటి కోసం డిమాండ్ చేశారని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు ఏపీకి చెందిన టీడీపీ, జనసేన ఎంపీల మద్దతుతో కేంద్ర ప్రభుత్వం ఊత కర్రల సాయంతో నడుస్తోందన్నారు. ఇప్పుడు అదే మాటలను ఏపీ ఎంపీలకు పవన్ ఎందుకు చెప్పలేకపోతున్నాడు?' అని ప్రశ్నించారు.

గుండె పోటు బాధితులకు స్టెమి పరీక్షలతో ప్రాణ రక్షణ

- సదుం సిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ ఇ పుష్పకుమారి

ప్రజాశక్తి - సదుం : గుండె పోటు బాధితులు ఛాతి నొప్పి, ఎడమ భుజం లాగడం, ఆకస్మిక ఆయాసం, గుండె దడ స్పృహ కోల్పోవడం లక్షణాలతో బాధపడే వారికి స్టెమి పరీక్షలు అత్యంత కీలకమని సదుం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ప్రభుత్వ ఆసుపత్రి) మెడికల్ ఆఫీసర్ ఇ. పుష్పకుమారి అన్నారు. ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "స్టెమి గుండెకు భరోసా " కార్యక్రమంపై శనివారం సదుం సిహెచ్‌సిలో అవగాహన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుండెపోటు లక్షణాలు ఉన్నవారు వారికి దగ్గర్లోని సామాజిక ఆరోగ్య కేంద్రం, లేదా ఏరియా ఆసుపత్రికి మొదటి గంటలోనే వెళ్లాలని ఆమె సూచించారు. దీనివల్ల వైద్యులు ప్రాథమిక పరీక్షలు నిర్వహించి, గుండె నొప్పి లక్షణాలు ఉంటే, తక్షణమే 45 వేల రూపాయలు విలువ గల "టెనెక్ట్ ప్లెస్ " ఇంజక్షన్ ఇచ్చి రోగి ప్రాణాలు కాపాడే దానికి అవకాశం ఉందని ఆమె విలేకరులకు తెలిపారు. సదుం సిహెచ్‌సిలో టెనెక్ట్ ప్లెస్ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని గుండెపోటు లక్షణాలు ఉన్నవారు ఉపయోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

బాధితులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న విఆర్‌వో

ఏనుగుల దాడి బాధితులకు పింఛన్లు

ప్రజాశక్తి -యాదమరి: మండలంలోని తెల్ల రాళ్లపల్లి గ్రామపంచాయతీ డీకే చెరువు గ్రామంలో ఈనెల ఏనుగుల దాడిలో గాయ పడి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందు తున్న ఇద్దరికీ 155 కమ్మపల్లి విలే జ్ రెవెన్యూ ఆఫీసర్ ప్రభు త్వ ఆసుపత్రి కి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు.

వాటర్ స్కీం అమలును పరిశీలిస్తున్న డిఎల్‌డివో రవికుమార్

సీడబ్ల్యుఎస్ స్కీం పరిశీలన

ప్రజాశక్తి -విజయపురం:
మండలంలోని ఇళ్లత్తూరులో రాజీవ్ సీడబ్ల్యుఎస్ వాటర్ స్కీంను జడ్‌పి సీఈవో రవినాయుడు శనివారం పరిశీలించారు. పైప్లైన్, మోటారులను పరిశీలించారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన తాగునీరు అం దించడమే ఈ స్కీం ఉద్దేశమన్నారు. అనంతరం ఎల్లసముద్రంలో పింఛన్ల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో డీఎల్డీవో రవికుమార్, ఎంపీడీవో రాజేంద్ర, కాంట్రాక్టరు బాలసుబ్రహ్మణ్యంరాజు, ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరిత, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిరుద్యోగ నిర్మూలనకు మార్గం రుణాలు: కమిషనర్

ప్రజాశక్తి- కుప్పం టౌన్ :
నిరుద్యోగ నిర్మూలనకు రాయితీ రుణాలు సదా అవకాశ మని కుప్పం పుర పాలక సంఘం కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికి బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందించడానికి ప్రభుత్వం అంగీకరించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాంకులు సైతం సబ్సిడీ రుణాలు అందించడానికి ముందుకు రావాలని కోరారు. బిసి, ఈ బీసీ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య క్షత్రియ, బ్రాహ్మణ కాపు కులస్తులు అర్హులని, ఆసక్తి గలవారు ఈనెల ఏడవ తేదీ లోపున వారి సంబంధిత సచివాలయంలో సిబ్బంది సహకారంతో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

మధ్యాహ్నం 12 గంటలు అవుతున్నా తెరుచుకోని సచివాలయం

మూతపడ్డ సచివాలయం

మధ్యాహ్నం 12గంటలు అయినా తెరుచుకోని వైనం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి :
మండలంలోని కడపనాతం పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామ సచివాలయం మధ్యాహ్నం 12 గంటల సమయం కావస్తున్నా అధికారులు అందుబాటులో లేక మూతపడింది. దీనిపై ఎంపీడీవో రాజేంద్ర బాలాజీని విచారణ కోరగా అక్కడున్న మహిళా పోలీస్ సర్వే ఇద్దరు ఒకటో తేదీ కావడంతో ఉదయం ఐదు గంటలకే పింఛన్ పంపిణీ చేస్తున్నారని అంతేకాకుండా సచివాలయంలో పని చేస్తున్న సిబ్బంది గ్రూప్ పరీక్షలు రాసినందుకు, వివిధ కారణాలతో కొంతమంది లీవ్ లో ఉన్నారని రాజేంద్ర బాలాజీ తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల కోసం అధికారుల అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మండల కాంగ్రెస్ అధ్యక్షుడుగా నాధముని రెడ్డి

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం :



ఎస్ ఆర్ పురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడుగా నాదముని రెడ్డి (బుజ్జి రెడ్డి) ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు . శనివారం ఎస్ఆర్ పురం మండలం ఎస్ ఎల్ వి కళ్యాణమండపం లో ఎస్ ఆర్ పురం మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాధముని రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు పోటుగారి భాస్కర్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL CUM IIIrd ADDITIONAL DISTRICT JUDGE: TIRUPATI
LA.NO.282 of 2024
MV OP. No. of 2024
D.Vijayakumar ...Petitioner
Vs.
R.Kamaraju Natar @ Kamaraju and others ...Respondants
Notice to Respondent No.2
To
K.Rathna,w/o k.R.Sarathkumar, D.No.34-257, Old Street, Murakambattu Post, Chittoor town and Urban Mandal, Chittoor District.
Sir
The petitioner filed the petition Under sec. 166 (1) (a) of M.V.Act against the respondents for claiming compensation for the injuries sustained by the petitioner in a Motor Vehicle Accident on 21-06-2023 at about 1-00 P.in. on Punganuru to Tirupati road at Embankment of Kurapala Cheruva near Suryagaripalli, Somala Mandal. The said petition is stands posted to 25.02.2025 for your appearance. If you fails to appear on the said date, appropriate legal action would be taken against you by the Hon'ble court.
Note: Case posted to 25.02.2025
Sd/-K.Nagaraja Gupta, B.A,B.L.,
Sd/- P. Rochana, M.A, B.L.,
Advocates for the petitioners.